

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8







# నేడే తుదివిడత
# పల్లెపోరు

**227 గ్రామ పంచాయతీలకు,**
**1603 వార్డులకు పోలింగ్**
**ఎన్నికలను చిత్తశుద్ధితో, పారదర్శకంగా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో , పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు.మంగళవారం ఆమె దేవరకొండ డివిజన్ , కొండమల్లేపల్లిలో ఏర్పాటుచేసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను సందర్శించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ,ఆర్ ఓ కు పలు సూచనలు చేశారు . ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని , పోలింగ్ కేంద్రాలను ముందే చూసుకోవాలని, పోలింగేంద్రంలో సరైన విధంగా లైటింగ్ ఉండేలా చూడాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల దగ్గర ఏర్పాటు చేయవద్దని చెప్పారు. ముగ్గురికి మించి ఓటర్లు పోలింగ్ బూతులో ఉండరాదన్నారు. కౌంటింగ్ కు సంబంధించి సూచనలు చేస్తూ ఎట్టి పరిస్థితుల్లో మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని, ఇందుకుగాను కౌంటింగ్ ఏర్పాట్లు ముందే చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట ఎక్కువ మంది (మిగతా వార్త 2వ పేజీలో)

## ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం
# ప్రదర్శించవద్దు

**పోలింగ్ బూత్ లో ముగ్గురు ఓటర్లకే అనుమతి ఇవ్వాలి**
**ఓట్ల లెక్కింపు రెండు గంటలకు ప్రారంభం కావాల్సిందే**
**80 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు**
**ఆర్ఓ నిర్ణయం పైనే రీకౌంటింగ్ ఆధారపడి ఉంటుంది**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో ,పారదర్శకంగా నిర్వహించాలని,నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె దేవరకొండ డివిజన్ , కొండమల్లేపల్లి లో ఏర్పాటుచేసిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను సందర్శించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ,ఆర్ ఓ లకు పలు సూచనలు చేశారు . ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలను ముందే చూసుకోని, పోలింగ్ కేంద్రంలో లైటింగ్ ఉండేలా చూడాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల దగ్గర ఏర్పాటు చేయవద్దని చెప్పారు. ముగ్గురికి మించి ఓటర్లు పోలింగ్ బూతులో ఉండరాదన్నారు. కౌంటింగ్ కు సంబంధించి సూచనలు చేస్తూ ఎట్టి పరిస్థితుల్లో మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని, ఇందుకుగాను కౌంటింగ్ ఏర్పాట్లు ముందే (మిగతా వార్త 2వ పేజీలో)

## మూడో విడతకు కట్టుదిట్టమైన
# భద్రతా ఏర్పాట్లు

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్న్యూస్:**
జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. దేవరకొండ లో సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీపింగ్ కార్యక్రమంలో మాట్లాడారు. బుధవారం 17వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి, చందంపేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ (మిగతా వార్త 2వ పేజీలో)

# తుది పోరుకు సర్వం సిద్ధం



**146పంచాయతీల్లో ఎన్నికలు**
**ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసిన అధికారులు**
**పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్త్**
**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్**

సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: తొలి, మలి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం తుది విడత పోలింగ్ కు సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 17న హుజూర్నగర్ నియోజకవర్గం లోని మఠంపల్లి, మేళ్లచెర్వు, చింతలపాలెం, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి హుజూర్నగర్ మండలాల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారు . నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో గల ఆయా ఎంపీడీవో కార్యాలయంలో (మిగతా వార్త 3వ పేజీలో)

## ఎన్నికలు పారదర్శకంగా
## నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్**



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికలపై నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. జిల్లాలో డిసెంబర్ 17 న నిర్వహించే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, మఠంపల్లి, హుజూర్నగర్ మండలాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని హుజూర్నగర్, మఠంపల్లి,మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడే పల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీ సర్పంచులకు 1318 వార్డు (మిగతా వార్త 2వ పేజీలో)

# మూడో విడత ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**పోలింగ్ కేంద్రాల వద్ద 63 %దీచీూ% (144 సెక్షన్ ) అమలు**

**పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు**

**విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత..**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**సూర్యాపేట ఎస్పి నరసింహ**

సూర్యాపేట, మేజర్ న్యూస్:

జిల్లాలో మూడవ విడత గ్రామ పంంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా యస్పి నరసింహతెలిపారు. మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పోలీస్ సిబ్బందికి విదుల బ్రీఫింగ్ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పాల్గొని సిబ్బందికి విధుల నిర్వహణపై సూచనలు సలహాలు అందించారు. 17వ తేదీన మూడో విడత హుజూర్నగర్ నియోజకవర్గ పరిది మేళ్లచెరువు, చింతలపాలెం, హుజూర్నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు ఈ 07 మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు 1500 మంది పోలీసు సిబ్బందితో ఐదు అంచల భద్రత ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు స ృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు స ృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవు



తారని అన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీసూచించారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని గుంపుగా గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెలోఫోన్స్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అన ుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీస్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందనిపోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేదు చూసుకోవాలన్నారు ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలని పోలీస్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి అలాగే ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి యొక్క గుర్తులు జాగ్రత్తగా అతికించి పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు.పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి ఈ మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుం అన్నారు.పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు పూర్తయ్యేంతవరకు అలాగే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియో గ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర?యం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని, ఎన్నికల నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రత విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులు తెలపాలన్నారు.ప్రతి ఒక్కరు ఓటు వేయటం బాధ్యతగా భావించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణా సంచాలు కాల్చటం లాంటివి చేయకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని ఈ సందరరేగా కలెక్టర్ కోరారు కలెక్టర్ వెంట ఎంపీడీవోలు సరోజ,సోమ సుందర్ రెడ్డి,లక్ష్మి, జగదీశ్, సుమంత్ తహసిల్దారులు స్రవంతి,సైదులు,కమలాకర్, మంగా,కవిత ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట ఎక్కువ మంది ఏజెంట్లను నియమించుకునేలా అభ్యర్థులకు ముందే తెలియజేయాలని, 2:15 గంటల తర్వాత కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థి రేకౌంటింగ్ చేయదలిస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాల లోపే రాతపూర్వకంగా ఆర్ ఓ కు దరఖాస్తు ఇవ్వాలని ,ఆర్ఓ నిర్ణయం పైనే రీకౌంటింగ్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 80 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయిస్తున్నామని అన్నారు. స్టాట్యూటరీ,నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ను ఎంపీడీవోలు ఎస్ టి ఓ లో జమ చేసే వరకు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎక్కువ సిబ్బందిని నియమించడం జరిగిందని, ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకు 40 మంది జిల్లా అధికారులను సైతం నియమించినట్లు వెల్లడించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి విజయేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడే తుది విడత పల్లెపోరు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లను నియమించుకునేలా అభ్యర్థులకు ముందే తెలియజేయాలని, 2:15 గంటల తర్వాత కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థి రేకౌంటింగ్ చేయదలిస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాల లోపే రాతపూర్వకంగా ఆర్ ఓ కు దరఖాస్తు ఇవ్వాలని ,ఆర్ఓ నిర?యం పైనే రీకౌంటింగ్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 80% పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయిస్తున్నామని అన్నారు. స్టాట్యూటరీ,నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ను ఎంపీడీవోలు ఎస్ టి ఓ లో జమ చేసే వరకు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎక్కువ సిబ్బందిని నియమించడం జరిగిందని, ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. కాగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 269 పోలింగ్ కేంద్రాలలో 2206 వార్డులలో జరగనున్నాయి. ఇందులో 7 వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని ,42 గ్రామపంచా యతీలు ఏకగ్రీవం కాగా, 596 వార్డులు ఏకగ్రీవమయాయని కలెక్టర్ వెల్లడించారు. ఏకగ్రీవాల అనంతరం 227 గ్రామ పంచాయతీలకు, 1603 వార్డులకు పోలింగ్ జరగనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. 226 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ,81 మంది స్టేజి వన్ ఆర్వోలు, మరో 81 మంది స్టేజి వన్ ఏ ఆర్ ఓ లు, 9 మంది ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు ,స్టేజ్ టు ఆర్వోలుగా 300 మందిని నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 52 మంది జోనల్ ఆఫీసర్లు, 83 మంది రూట్ ఆఫీసర్లు, 2647 మంది పిఓలు, 2959 మంది ఇతర పిఓలను నియమించామని, 236 గ్రామపంచాయతీలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని, 89 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని ఆమె వెల్లడించారు. 2647 బ్యాలెట్ బాక్స్ లు ఏర్పాటు చేశామని, 227 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకు 40 మంది జిల్లా అధికారులను సైతం నియమించినట్లు వెల్లడించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండస్ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, కొండపల్లి ప్రత్యేక అధికారి విజయేందర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మూడో విడతకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత..**

ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు స ృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ,144 సెక్షన్ అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెలోఫోన్స్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురిం చి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్ద తు ఇచ్చినట్లు ద ృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# ఓటుకు నోటు వద్దు.. ప్రజా సేవే ముద్దు..!

## ప్రజా సేవకే తీర్పునిచ్చిన గ్రామ ప్రజలు
## పార్టీలకు అతీతంగా పట్టం కట్టిన
## గుండ్లోరి గూడెం గ్రామ ప్రజలు
## నాడు భర్త ఉపసర్పంచ్.. నేడు భార్య సర్పంచ్..!



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు మండలం గుండ్లోరి గూడెం గ్రామ ప్రజలు మండలంలోనే చైతన్యవంతమైన తీర్పు నిచ్చారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం జనరల్ మహిళ స్థానానికి రిజర్వ్ అయింది.ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ గా జంగిలి సునీత సాంబయ్య బరిలో నిలిచారు .సాధారణంగా ఎన్నికలు వచ్చాయి అంటే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యం,డబ్బులు ప్రలోభాలకు గురి చేసి బరిలో నిలిచిన అభ్యర్థులు పడరాని పాట్లు పడతారు.కానీ గుండ్లోరి గూడెం గ్రామ ప్రజలు రాజకీయాలకు భిన్నంగా ప్రజాసేవకు గెలుపునిచ్చి ఉదాహరణగా నిలిచారు. మాకు ఓటుకు నోటు వద్దు ప్రజా సేవే ముద్దు అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఎక్కడ మద్యం, డబ్బులకు లొంగకుండా విభిన్నమైన తీర్పు వెల్లడించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి సమస్యను తనదిగా భావించి సేవ చేసిన అభ్యర్థినే సర్పంచ్‌గా ఎన్నుకొని తమ సమీప ప్రత్యర్థలను చిత్తు చేస్తూ ప్రజాస్వామ్యానికి సార్థకత చేకూర్చారు.ఈ ఎన్నికల్లో గ్రామంలో ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా, అభివృద్ధి సేవే ప్రధాన అజెండాగా ప్రజలు ఏకతాటిపై నిలిచారు. మొన్నటి వరకు భర్త జంగిలి సాంబయ్య ఉపసర్పంచ్‌గా పనిచేస్తూ గ్రామ సమస్యలపై అనునిత్యం అందుబాటులో ఉండటమే తన విజయానికి బాటలు వేశాయని గ్రామస్తులు తెలుపుతున్నారు.గతంలో ఉప సర్పంచ్ గా అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించారు. నేడు అదే సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భార్య జంగిలి సునీతను సర్పంచ్‌గా ఘన విజయం సాధించడం పట్ల గ్రామం మండలంలో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. కుటుంబంగా గ్రామాభివృద్ధికి అంకితమై పనిచేసిన ఈ దంపతుల సేవాభావాన్ని ప్రజలు మరోసారి గుర్తించారు.సర్పంచ్‌గా గెలిచిన వారు మంగళవారం వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మాత్రమే తన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య కార్యక్రమాల బలోపేతం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. మహిళలు, యువత, రైతులు, పేదల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఐక్యతను పెంపొందించి, ప్రతి సమస్యను గ్రామ సభల్లో చర్చించి ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించే విధంగా పాలన సాగిస్తానని ఆమె తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గుండ్లోరి గూడెం గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లడమే తన సంకల్పమని వెల్లడించారు. ఈ విజయం గుండ్లోరి గూడెం గ్రామంలో ప్రజాసేవకు లభించిన ఘన గౌరవంగా నిలిచి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా మారనుంది.గ్రామ సర్పంచ్ ఆదరించి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తుది పోరుకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు .146 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు ఎనిమిది మండలాల్లోని 146పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి .ఇక 1318వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**ప్రధాన పార్టీలకు సవాల్..**

పంచాయతీ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారాయి. తొలి మలి విడతల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ తో పాటు ఇతర మద్దతుదారులు పోటాపోటీగా విజయం సాధించారు. అన్ని పార్టీలకు చెప్పుకోదగ్గ సీట్లు దక్కాయి మూడో విడతలో తీవ్ర పోటీ నెలకొంది టిఆర్ఎస్ నుంచి పార్టీ మద్దతుదారులు గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు.

**1500 మందితో పోలీస్ బందోబస్తు..**

. మూడో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎస్పి నరసింహ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపడుతున్నారు .ఇందుకోసం 1500 వందల మంది పోలీసులు కేటాయించగా వారు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో విధులు నిర్వహించనున్నారు .అభ్యర్థులు ఎన్నికల నియమాలని పాటించాలని ఎస్పి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోస్తే చేపడుతున్నట్లు వివరించారు. ఫలితాలు అనంతరం ఎలాంటి విజయోత్సవాలు చేసుకోవద్దని స్పష్టం చేశారు. మూడో విడత ఎన్నికలు పూర్తి అయిననంతరం నిర్దేశించిన తేదీలో మాత్రమే సంబరాలు నిర్వహించుకోవాలని సూచించారు.

## యాదాద్రి క్షేత్రంలో ధనుర్మాసోత్సవాలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** మనోనాధుడిని వర్ణిస్తూ తొలి పాశుర పఠనంతో పంచనారసింహులతో స్వయంభూ క్షేత్రంగా విలసిల్లుతున్న యాదగిరిగుట్ట లో ధనుర్మాసోత్సవాలకు తెర తీశారు.సూర్యుడు ధనుర్రాసిలోకి ప్రవేశించిన సమయాన మంగళవారం మధ్యాహ్నం 12.47 గంటలకు ఈ వేడుకలను ప్రారంభించారు. వైష్ణవ క్షేత్రాలలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిర్వహించడం సంప్రదాయం. ఆ క్రమంలోనే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలోని 30 రోజులపాటు గోదాదేవి రచించిన కీర్తి, కీర్తించిన పాశురాలను గానం చేస్తూ వేడుకలను నిర్వహిస్తారు. ఆ మేరకు తొలి పాశుర పఠనం చేస్తూ ప్రధాన పూజారి కాండూరీ వెంకట చార్యులు విశిష్టతను వివరించారు.అమ్మవారికి ఇష్టమైన పొంగలి ప్రసాదం నైవేద్యంగా సమర్పించారు. అలంకరించిన అమ్మవారిని కొలుస్తూ,హారతి నివేదన జరిపారు.

## ఏఎస్ రావు పరీక్షలో జయ ప్రభంజనం..



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ఐఐటి ఫౌండేషన్ కు కొలమానంగా పరిగణించబడుతున్న ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటి లెవెల్ లో మంగళవారం జయ ఓలంపైడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 1,1,2,6,6,8,10,10 ర్యాంకులు సాధించడంతో రెండు రాష్ట్రాల్లో సెలెక్ట్ అయిన 248 మంది విద్యార్థుల్లో 110 మంది జయ స్కూల్ నుంచి సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హత సాధించిన విద్యార్థులను కృషిచేసిన ఉపాధ్యాయులను జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు. పదవ తరగతి నుండి స్టేట్ ఒకటవ ర్యాంక్ డి రిత్విక, వి వైష్ణవి, స్టేట్ ఆరోవ ర్యాంక్ బి హేమంత్, స్టేట్ పదవ ర్యాంక్ కె దేవి ప్రియ, 9వ తరగతి నుండి స్టేట్ రెండవ ర్యాంక్ వై వీక్షణ, స్టేట్ ఆరోవ ర్యాంక్ డి సాయిచరణ్, స్టేట్ 9వ ర్యాంక్ వి జయ సూర్య, స్టేట్ పదవ ర్యాంక్ ఎస్ శ్రీనిధి సాధించారు. తమ విద్యార్థులు భవిష్యత్తులో ప్రతిష్టాత్మక ఐఐటీలో ప్రవేశాలు సాధించగలరని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లింగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన బొడిగె లింగస్వామి గౌడ్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని పదవి కోసం కాదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు గ్రామ ప్రజలు నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు
## గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో 'సామూహిక గిరిప్రదక్షిణ' కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 5:00 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు భక్తులతో కలిసి శ్రీ నారసింహుడి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. గిరిప్ర దక్షిణలో భాగంగా భక్తులు, స్థానికులు కిలోమీటర్లు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండ పైకి చేరుకుని గర్భ గుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అష్టోత్తర శతఘటాభిషేక కైంకర్యాన్ని ఆలయ అర్చకులు అట్టహాసంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా అర్చకులు స్వామి అమ్మవార్లకు శతఘటాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో స్వామివారికి అర్చనా, అభిషేకాలు నిర్వహించారు.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన సలిగంజి పృధ్వి విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు.

## తొట్ల మల్లమ్మది అసమాన త్యాగాల చరిత..



**నూతనకల్,మేజర్ న్యూస్:** నూతనకల్ ప్రాంతంలో తొట్లమల్సూరు మల్లమ్మ దంపతులది అసమాన త్యాగాల చరిత అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తొట్ల మల్లమ్మ ఇటీవల వయోభారంతో మరణించగా ఆమె కుమారుడు మండల సిపిఐ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ ను పరామర్శించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో నాడు తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో తొట్ల మల్సూరు మల్లమ్మ దంపతులది ప్రధాన పాత్ర అని,నేడు వారి కుమారుడు అన్ని ప్రజా ఉద్యమాల్లో ముందు ఉండడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.ఇవాళ దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యమేలుతూ వామపక్ష ఉద్యమాన్ని అంతమొందిస్తామని బీరాలు పలుకుతున్నారని అటు సూర్యుడు ఇటు పొడిచినా ఎర్రజెండాను కదిలించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి,మండవ వెంకటేశ్వర్లు,మండల సిపిఐ కార్యదర్శి తోట్ల ప్రభాకర్,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్,ప్రజా నాట్య మండలి నాయకులు గురుస్వామి ఉన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలంలో మూడో విడత ఈ నెల 17 నుంచి జరగనున్న పంచాయతీ ఎన్నికలలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని డిసిపి ఆకాంక్ష్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మోడల్ పోలింగ్ ఏర్పాట్లను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న 10 గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవరికి భయపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియో



గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, మోత్కూరు సి ఐ. సి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారులతో ఆర్డీవో సమీక్ష



**మోత్కూర్,మేజర్ న్యూస్:** ఈ నెల 17 నుంచి మూడో విడతలో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయ కుండా పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం మోత్కూరులోని వై.జే.ఫంక్షన్ హాల్ నిర్వహించిన రిటర్నింగ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారుల తో ఎన్నికల ప్రక్రియ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు అక్కడే ఉండాలని, బ్యాలెట్ పత్రాలను 45 రోజుల వరకు భద్ర పర్చాలన్నారు. అధికారులకు నమూనా బ్యాలెట్ విధానం ఆర్డీవో రిటర్నింగ్ చూపించారు.

## సీత్యతండ పంచాయితీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామపంచాయితీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న అన్నారు . మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ . గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషిచేసి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు . మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి,సహకారంతో గ్రామ పంచాయితీని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామపంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## కంచనపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందిన రేస్ బుచ్చిరెడ్డి



వలిగొండ మేజర్ న్యూస్ఃమండల పరిధిలోని కంచనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా గెలుపొందిన రేసు బుచ్చిరెడ్డి నాగెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసు కొచ్చి గ్రామంలోఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అంతే కాకుండానాపై నమ్మకం తో గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

## తోపుచర్ల సర్పంచ్ గా గెలుపొందిన నన్నెబోయిన పార్వతమ్మ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మాడుగుల పల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ టిడిపి, బిజెపి బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నన్నెబోయినపార్వతమ్మ రమేష్‌విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెమీడియాతో మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన గ్రామప్రజలకు బిఆర్ఎస్ టిడిపి బిజెపి పార్టీ ల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .

## అమ్మవారికి అగ్గిపెట్టె లో ఇమిడే చీర బహుకరణ



**యాదగిరి కొండ మేజర్ న్యూస్:** యాద గిరిగుట్టశ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మంగళవారం శ్రీ స్వామివారికి సిరిసిల్ల కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ శ్రీ స్వామివారికి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడి రెండు గ్రాముల బంగారు చీరను ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ ఏఈఓ కి అందజేయడమైనది. దీని పొడవు 5:30 మీటర్లు వెడల్పు 48 ఇంచులు .

## దరఖాస్తు చేసుకోవాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** హైదరాబాద్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ జూనియర్ కళాశాల లో 2025-26 విద్యా సంవత్స రానికి ప్రవేశానికి ఈ నెల 15 నుండి 15 జనవరి వరకు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జకాత్ ట్రస్టు నల్లగొండ జిల్లా ఇంచార్జీ ఎండీ. నిరంజన్ అలీ తెలిపారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి లో 2 సంవత్సరాల ఇంట ర్మీడియట్ విద్యానందిస్తారని? బైపిసి, ఎంపిసి, ఎంఇసి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 2 సంవత్సరాల ఇంటర్ విద్యతో పాటు నిట్, నీట్, జెఇఇ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేద ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9866550886కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గాదరి కిశోర్ జన్మదిన వేడుకలు

**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూరు పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పట్టణ అధ్యకుడు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మెన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి,కొణతం యాకుబ్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,మాజీ రైతు బంధు అధ్యక్షులు కొండ సోమల్లు, డివిఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్ ,జిల్లా నాయకులు మర్రి అనిల్, దబ్బేటి శైలజ,గుంటి దేవ, కూరెళ్ళ పరమేశ్,సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య,సామ పద్మారెడ్డి, జిల్లా యువజన నాయకులు మొరిగాల శ్రీను, చొల్లేటి నరేష్ ,కూరెళ్ళ ఇంద్ర శేఖర్ ,పొన్నెబోయిన మత్స్యగిరి, సీనియర్ నాయ కులు చేతరాశి వెంకన్న,మొరిగాల వెంకన్న,కోక బిక్షం,కల్వల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మునిగేది ఎవరో.. తేలేది ఎవరో

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** మూడో విడత ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఇప్పటికే పోటీదారులు అంచనాలకు మించి లక్షల రూపాయిలు, మద్యం పంచారు. ఇప్పటికే సొంత డబ్బులు ఒడిసిపోయి కొంతమంది పోటీదారులు ఆస్తులు అమ్ముకుని ఖర్చులు పెట్టిన పరిస్థతి చిన్నచిన్న గ్రామపంచాయతీలో 10 లక్షల పైనే మొదలై మేజర్ గ్రామపంచాయతీలలో కోటి రూపాయల పైచిలుకే ఖర్చు చేస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదులు పెదవి విరుసున్నారు.ఓడినవాడుఓడిఏడిస్తే,గెలిచినవాడు గెలిచిఏడుస్తాడన్న సామెత చందంగా ఓడినా, గెలిచినా ఇరువురూ అప్పుల పాలై తమ కుటుంబాలను వీధిన పడే పరిస్థితి.పోటీదారులందరి నుండి డబ్బులు తీసుకునిఎవరు వెళ్లినామీకే ఓట్లని చెప్పే ఓటర్లు ఎన్నికల్లో ఎవరిని ముంచుతారో ,ఎవర్ని తేల్చుతారో వేచి చూడాలి మరి.

## కళ్యాణానికి సిద్ధం అవుతున్న ఉత్తరగిరీశ్వరుడు



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :**మాంద్ర కక్కిరేణి శివార్లలో స్వయంబు శ్రీ శ్రీ ఉత్తరగిరికరుణాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో ఈ నెల 30నాడు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారి కళ్యాణం ఉన్నది కావున భక్తుల సౌకర్యం కొరకు గుట్ట మీది వరకు మల్లెబోయిన చంద్రమ్మ అయ్యన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మల్లె బోయిన రమేష్ మత్స్యగిరి వారు పూర్తిగా గుట్ట మీదకు రోడ్డు వేపిస్తున్నారు. ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులు కరుణా శ్రీ దంపతులు పూజ చేసి ప్రారంభం చేసిన్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు మాట్లాడుతూ రోడ్లుపూర్తిగా చేస్తున్నందుకు మల్లె బోయిన రమేష్ మత్స్యగిరికి స్వామి అనుగ్రహం ఎల్ల వేళలా ఉంటుంది అని తెలుపుచున్నారు. ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ ఉత్తర గిరి కరుణాలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా జరుగుతుంది అని మాంద్ర, కక్కిరేణి, ఉత్తటూరు, పిల్లిగూడెం, తిరుమలగిరి,తమ్మల గూడెం, చుట్టు ఉన్న గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో రావాలి విజయవంతం చేయాలని ఆయన అన్నారు.కార్యక్రమం లో మలలైబోయిన రమేష్,జేసిపి బోడ రాజుఆగుయాదయ్య, రమేష్,భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పదవికి రాజీనామా



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, కొండపాక నీగూడెం గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ యాదవ్ ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఉండి, స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలుపొందాను. కావున మార్కెట్ డైరెక్టర్ పోస్ట్ కి రాజీనామా చేస్తున్నానని మంగళవారం పీఏ సిఎస్ ఎల్లారెడ్డి గూడ సెక్రటరీ అధ్యక్షులకు రాజీనామ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగట్టె నారాయణరెడ్డి, కొండపాక నీ గూడెం ఉపసర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, చిల్లంశెట్టిఉపేందర్ పాల్గొన్నారు.

## మిల్లర్ల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన రైతన్న



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో స్థానిక సుభాష్ సెంటర్లో మండలంలోని ఇస్కిల్లా గ్రామానికి చెందిన సుమారుగా 8 మంది రైతుల ధాన్యాన్ని పిఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు చేసి 11 రోజులు గడుస్తున్నా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడంతో రైతులు ఆగ్రహించి ధాన్యం లోడుతో ఉన్న లారీని స్థానిక సుభాష్ సెంటర్లో భువనగిరి చి ట్యాల రహదారికి అడ్డంగా నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు ఇరువైపులా ట్రా ఫిక్ జామ్ కావడంతో స్థానిక ఎస్సై డి నాగరాజు జోక్యం చేసుకొని మిల్లర్లతో మాట్లాడి ధాన్యం దిగుమతి చేపిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

## తిరుమలగిరి సర్పంచ్ బోడ సత్యనారాయణ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ గా బోడ సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ సమీప అభ్యర్థి మైనంపాటి విజయ భాస్కర్ రెడ్డి పై 36 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని సంతకాల సేకరణ



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరు మెయిన్ రోడ్డుపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వాసుపత్రి ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చే స్థాయిలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు ప్రభుత్వాసుపత్రికి సమీపంలోని ఇతర మండలాలు, జిల్లాల నుంచి కూడా అనేక మంది రోగులు వైద్య సేవల కోసం వస్తున్నారని, జాతీయ రహదారి సమీపంలో ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాల బాధితులు ఆసుపత్రికి తరలించబడుతున్నప్పటికీ, అవసరమైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించి జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు పంపాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం వంటి అత్యవసర పరిస్థితుల్లో కీలకమైన 'గోల్డెన్ అవర్'లో సరైన చికిత్స అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆలేరు ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే గారిపై ఉందన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి వెంటనే ఆలేరులో వంద పడకల ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య, మొరిగాడి రమేష్, నల్ల మాస తులసయ్య, వడ్డేమాన్ బాలరాజు, జూకంటి పౌలు, గనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, సంగీ రాజు, యాసారపు ప్రసాద్, దండు నాగరాజు, బర్ల సిద్దులు, ఎండి. అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ప్రత్యేక పూజలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రిభువనగిరి జిల్లా రామన్న పేట మండలం బోగారం గ్రామంలో నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన కూనూర్ సాయి కుమార్ గౌడ్ భారీ మెజార్టీతో విజయం ఎన్నికలలో సాధించగా గ్రామదేవత శ్రీ రేణుకఎల్లమ్మతల్లి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామికి, తాను ఎన్నికల సందర్భంగా సాయికుమార్ గౌడ్ గెలవాలని మొక్కుకున్న మొక్కును తెలుసురి మల్లేష్ చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కిషోర్ జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే చౌరస్తా వద్ద తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందరరేగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు మోడెపు సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూపటి రవి, నరోత్తం రెడ్డి, కందుకూరి బాబు, ఏమోజు రవీందర్ ,షకీల్, పయముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాగడ ఉపసర్పంచ్‌కు సన్మానం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం, రాగడప గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా గెలిపొందిన షేక్ సఫియా బేగం జానీని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలకొండ వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు సిరసవాడ పెద్ద వెంకటయ్య, మాజీ సర్పంచ్ రేవూరి కోటయ్య, రేవూరి ఏడు కొండలు, రేవూరి ఇద్దయ్య, పులి శ్రీనివాస్, నేనావత్ చక్రధర్, షేక్ యూసఫ్, దామ వీరయ్య, జక్కుల సైదయ్య, ఈశ్వరయ్య, పిల్లి మహేష్, దేవులపల్లి సైదయ్య చారి, పులి లింగయ్య, జోన్నలగడ్డ హూసేన్, పోట్టిపాక బిక్షం, షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

## గరికను సన్మానించిన వేముల



**రామన్నపేట మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గరిక సత్యనారాయణ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలవేసిశాలువాతో సన్మానించడం జరిగింది, ఆయనతోపాటు నూతన పాలకమండలిని సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జమీరుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహ, నాయకులు జినుకుల ప్రభాకర్, సాల్వీర్ అశోక్, మహమ్మద్ నాసర్, వనం చంద్ర శేఖర్, జెల్లా వెంకటేశం, బొడ్డు సురేందర్ రావు, గోదాసు శ్రీమన్నారాయణ, మొహమ్మద్ అక్రమ్, బుర్రి రవీందర్, కోట సుధాకర్, రాపోల్ ఉపేందర్, గంగాపురం శంకర్, పల్లపు రవి, మహమ్మద్ అజార్, కక్కినేని రవీందర్ పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలో బుధవారం మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా స్థానిక వివియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సంబంధించిన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి భక్తులు తాకిడి



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగింది. అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఏకోజవం నుంచి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు, సామూహిక వ్రత పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుళ్ళ మడమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని అమ్మవారికి ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఇది ఇలా ఉంటే భక్తులకు రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదినం ను పురస్కరించుకొని మంగళవారం నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టు దేవాలయానికి వస్తున్న భక్తులు 100 మంది కి భోజనం ప్యాకెట్లు అందించినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఎంతో మంది అండగా నిలిచిన కిషోర్ కుమార్ సేవలు నేటికీ తుంగతుర్తి ప్రజలు మర్చిపోలేదని అన్నారు.

## 7 వ వార్డు మెంబర్ గా గెలుపొందిన పులిపలుపుల అండాలు



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేములకొండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ 7 వ వార్డు అభ్యర్థి పులిపలుపుల అండాలు మల్లేష్ గౌడ్ నా గెలుపుకు సహకరించిన వార్డు లోని ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వార్డుని అభివృద్ధి చేస్తానని ఏ సమస్యలు న్న అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధి కోసమే కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు నన్ను నమ్మి గెలిపించినందుకు వార్డు లోని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

## నేడే మూడో విడత సర్పంచ్ ఎన్నికలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీల గాను33 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో. సుజాత తెలిపారు. 4 గ్రామాలలోసర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం కాగా, తక్కల పెళ్ళిలో వార్డు నెంబర్లు పెండింగ్ లో ఉన్నాయి. ఈరోజు బుధవారం జరిగే ఎన్నికల్లో తక్కలపెల్లి వార్డు నెంబర్లతో పాటు 32 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జడ్పీ సీఈఓ .శ్రీనివాసరెడ్డి ,అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మూడో విడత ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** గ్రామ సర్పంచి ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా,బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్‌పవార్ ఆదేశించారు. మండలంలో మూడోవిడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతున్న సందరరేగా మంగళవారం నేరేడుచర్లఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్‌రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేదు చూసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరిస్తారన్నారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి గుర్తులు జాగ్రత్తగా అతికించి పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి ఈ మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలన్నారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు వచ్చే వరకు ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియో గ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర?యం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలన్నారు.సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని, ఎన్నికల నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రత విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణా సంచాలు కాల్చటం చేయరాదన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి,తహసీల్దార్ సురిగి సైదులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గులాబీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ శ్రేణులు

## బిఆర్ఎస్‌లో సుమారుగా 300 మంది భారీ చేరికలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ కోనూరు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారుగా 300 మంది కాంగ్రెస్ శ్రేణులు చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా గులాబీ జీవితం పుచ్చుకున్నారు దీనికి పూర్తి బాధ్యతలు బిఆర్ఎస్ మండల నాయకులు అంతటి పద్మా రమేష్ గౌడ్ సారథ్యం వహించారు, ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో కునూరు సాయికుమార్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎలక్షన్లో మద్దతు తెలియజేయకపోవడంతో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని భారీ మెజార్టీతో సర్పంచి బరిలో విజేతగా విజయం సాధించిన సందరరేగా చిరుమర్తి లింగయ్య కు ఇచ్చిన మాట ప్రకారం గెలుపు సాధించి భారీ జన సందోహంతో మరోసారి కండువా కప్పుకొని తన జన బలాన్ని నిరూపించుకున్నారు అనంతరం మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శాలువులతో సర్పంచ్ సాయికుమార్, ఉపసర్పంచ్ బై కాని ఉమా మహేష్, వార్డ్ మెంబర్స్, గోగు ప్రమిల రమేష్, మేడి ఆంజనేయులు, నేరడి మానస సురేష్, కడారి పావని పాపయ్య, వనం అండాలు యాదగిరిని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగాకార్యకర్తలు నాయకులు యువత భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం అనంతరం పార్టీ చేరికల కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ మండల నాయకులు, అంతటి పద్మ రమేష్ గౌడ్, బద్దుల ఉమారమేష్ యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ ఎల్లయ్య , వ్యాపారవేత్త మేక మహేందర్ రెడ్డి,విద్యావేత్త మాదరబోయిన పరమేష్, గ్రామ పెద్దలు కలిసి మంగళవారం కొబ్బరికాయలు కొట్టి నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా వారు మాట్లా డుతూ గ్రామంలో గ్రామదేవతలకు ఆలయాలను నిర్మించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథం వైపు నడిపించడానికి మేమందరం నడుము బిగించామన్నారు. గ్రామ ప్రజలకు కూడా ఇందులో భాగ్యస్వాములై గ్రామ అభివృద్ధిలో తమ పాత్ర ఉండే విధంగా చూడాలని కోరారు. కులాలకు,మతాలకు అతీతంగా గ్రామ దేవతల పండుగలు ఒక స్నేహభావ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందని, అలాంటి సంస్కృతిని రానున్న రోజుల్లో మరింత స్నేహభావంతోటి ఈ యొక్క పండుగలను నిర్వహించాలని భావించి ఈ యొక్క ఆలయా నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణంలో ఎలాంటి రాజకీయ పాత్ర ఉండబోదని తెలిపారు. త్వరలోనే ఆలయా నిర్మాణానికి మరియు ఆలయాల అభివృద్ధికి నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారబోయిన నరసింహ, అయితగోని యాదయ్య, నాంపల్లి ఎల్లయ్య,సింగపంగా అశోక్, మేక బాసిరెడ్డి, బొందు చిన్న నరసింహ, బుర్రి వెంకట్ రెడ్డి, వరికుప్పల ముత్యాలు, మేక నవీన్ రెడ్డి, సింగపంగా యాదయ్య, నారగోని లాలు, వనం యాదగిరి, పగిళ్ల యాదయ్య, పుల్కరం హనుమంతు,కట్టా లింగస్వామి, సింగపంగా నరేష్, మేక నాగిరెడ్డి,కుక్కల బాలస్వామి,సింగపంగా మధుకర్,కట్ట ఆంజనేయులు, బొందు శివ, కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్ సాగర్, మేక వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పడమటిసోమవారం ఉప సర్పంచ్ గా తంతరపల్లి ప్రదీప్ గౌడ్

**బీబీనగర్,మేజర్,న్యూస్:** పడమటిసోమవారం గ్రామ ఉప సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తంతరపల్లి ప్రదీప్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పడమటి సోమవారం గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి ఉంటుందని,గ్రామ సర్పంచ్ తో కలిసి సమిష్టిగా అభివృద్ధికి తోడ్పడతామని అని తెలిపారు.



## శబరిమలై బయలుదేరి వెళ్లిన అయ్యప్పలు..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు 41 రోజులు మండల కాల దీక్షను పూర్తిచేసుకుని మంగళవారం ఇరుముడి కట్టుకొని అయ్యప్ప దర్శనార్థం శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఈ సందరరేగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో విఘ్నేశ్వర హెూమం నిర్వహించడంతోపాటు హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడి కట్టుకొని గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు లింగాల మల్లేష్,అనంతుల లింగమూర్తి,లింగాల రామచంద్రయ్య,చిర్ర శ్రీనాథ్,గౌడి చర్ల నరేష్,చిర్ర మధు,ఆకుల అశోక్,లింగాల లోకేష్,దేవరకొండ మహేష్,సన్నీల్ల వెంకటేష్, తొనుకునూరి సతీష్, మహేష్ తదితర స్వాములు భక్త ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల అందజేత



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన సంగి ఎల్లయ్య నివాసం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైన ఘటనపై స్పందించిన సంఘమిత్ర సేవా సంస్థ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ సహకారంతో బాధిత కుటుంబానికి నెలరోజులకు సరిపడే నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందరరేగా సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కంతుల శంకర్ మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తమ సేవా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావంతో ముందుకు సాగుతున్న సంఘమిత్ర సేవా సంస్థ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ల సిద్దులు,వడ్డెమన్ నరేందర్,కుండే సంపత్,సంగి మైసయ్య,దొంతుల ఎల్లేష్,బీదని కొమ్మురయ్య,వస్పరి స్వామి,బాలస్వామి,పల్లె మహేష్,రాయపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రం లో కేకు కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. మాజీ వాయిస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. రమేష్. వెంకన్న. నూతన సర్పంచ్ లు తప్పెట్ల యెల్లయ్య. మాతంగి కరా?కర్. మేడుదల రమేష్. చింతకుంట్ల మనోజ్. మరియు ఉప సర్పంచులు. మండల నాయకులు మట్టిపెల్లి వెంకట్. కడారి దాసు. వీరోజీ నాయక్ ,రాములు నాయక్.. బర్ల సోమన్న. గుడిపాటి వీరయ్య. మల్యాలా రాములు. మల్లెపాక రాములు. జూనీ పాల్గొన్నారు.

## గాదర్ కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు




**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమాల కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన విద్యార్థి ఉద్యమ నేత, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఓయూ వేడుకగా అనేక ఉద్యమాలు నిర్వహించి, చేలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉద్యమ కెరటం అని బిఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి గాదశివకుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, దినేష్, పాల్గొన్నారు.

# 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు

## సీఐ చరమంద చరమందరాజు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు హుజూర్నగర్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఐదు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టు లు గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే 118 పోలింగ్ కేంద్రాల వద్ద అమల్లో ఉంటుందని సిఐ చరమంద రాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు పలు సూచనలు చేశారు. 144వ సెక్షన్ ప్రకారం ఒకే ప్రాంతంలో నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపుగా గూమి కూడటం, ఆయుధాలతో తిరగడం, ఉద్రిక్తత రేకెత్తించే కార్యకలాపాలు నిర్వర్తించడం నిషేధమని, అదేవిధంగా గ్రామ పంచాయతీలలో గల పోలింగ్ కేంద్రాలలో 200 మీటర్ల గీత దాటి ఎవరు రావద్దని కోరారు. ప్రజలు ఉల్లంఘనలను అతిక్రమించినట్లయితే సెక్షన్ 188 కింద కేసులు నమోదు చేసి శిక్షకు గురికావాల్సి వస్తుందన్నారు. 30 పోలీస్ యాక్టు ప్రకారం పెద్ద ఎత్తున ర్యాలీలు, మీటింగులు మైక్ సెట్ లు మొదలైన వాటికి ముందస్తుగా పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అనుమతి లేకుండా విధించిన షరతులను ఉల్లంఘించి నిర్వహించే సభలు ఊరేగింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పై ఆదేశాలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పై ఆదేశాలను ఉల్లంఘించే వ్యక్తులు,గుంపుల గురించి వెంటనే సమీపపోలీస్ స్టేషనకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఓటరు ప్రశాంతంగా ఓటు హక్కు ను వినియోగించుకొని ప్రశాంతంగాఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యేని కలిసిన రాఘవాపురం సర్పంచ్, వార్డు సభ్యులు.



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గెలుపొందిన సందరరేగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే నూతన పాలకవకర్గాని అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును సన్మానించిన సర్పంచ్ సంతోష్ యాదవ్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచులను హరీష్ రావు శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నూతన సర్పంచులకు వార్డు సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచులు రొక్కం భాస్కర్ రెడ్డి, కమచిచు వెంకటేష్, ఆంబోతు తులసీరామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై శిక్షణ



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఈనెల 18 నుండి 31 వరకు 14 రోజులు నిర్వహించే సమగ్ర సర్వే కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకష్ణ హాజరై కార్యకర్తలకు ఎల్సీడీసీ సర్వేపై సమగ్రమైన సమాచారము శిక్షణ వ్యాధిగ్రస్తులను ఎలా గుర్తిం చాలో వారికి వివరించారు. కుష్టు వ్యాధి ఒక సామాన్యమైన వ్యాధి ఇది మైకోబాక్టీరియం లెప్టై అనే సూక్ష్ సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమిస్తుంది. ఇది వంశ పారంపర్యం వ్యాధి కాదు.ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చు. చర్మంపై ఎర్రని గోధుమ రంగు స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధి గుర్తుగా భావించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఈ వ్యాధి ఏ దశలో గుర్తించిన పూర్తిగా నయమవుతుందనీ ఈ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి ,సూపర్వైజర్లు శ్రీనివాస్, అరుంధతి ,శ్రీదేవి ,మండల రెప్రసినోడల్ ఆఫీసర్ యం ఏ బేగ్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ని కలిసిన నూతన సర్పంచ్‌లు



**బీబీనగర్,మేజర్,న్యూస్:**మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొలను వాణి కృష్ణారెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందరరేగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా చిన్న రావులపల్లి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమిరె శ్రీకాంత్ భారీ మెజారిటీ గెలుపొందిన సందంరేగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందరరేగా ఇరువురిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కొలను నరసింహారెడ్డి,కొలను కొండల్ రెడ్డి పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకం



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలో మూడో విడత జరుగుతున్న గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు సృష్టించే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేయాలని,గుర్తింపు కార్డులు ఉంటేనే అనుమతించాలని సూచించారు. శాంతి భద్రత విషయంలో సమస్య వచ్చినప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, వివిధ మండలాల ఎస్సైలు, ఏఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న 10 గ్రామపంచాయతీలలో 102 వార్డులకు నేడు మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. కాగా పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాటను పూర్తి చేసినట్లు ఎంపీడీవో డి సుమంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వివియం పాఠశాల యందు ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండల పరిధిలో 10 గ్రామపంచాయతీలకు సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు భోజన వసతి వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. 102 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. జీపి ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని,ఓట్ల లెక్కింపులో గెలుపొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూసః** స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటి కేంద్రం నందు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు ఇంజమూరి రాజేష్ పాలకవీడు బిఆర్ యస్వి మండల అధ్యక్షులు దిరావత్ శివనాయక్ రామావత్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.